
# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు

సోమవారం | 20 | ఏప్రిల్ | 2026 | పేజీలు: 9




## నేడు పీజీఆర్‌ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ



5 లో



# కళకు కీర్తి..
# కొండపల్లి బొమ్మకు కొత్త ఊపిరి

పి.మీరాహుస్సేన్ ఖాన్

- సృజనాత్మకతకు కలికితురాయి కొండపల్లి బొమ్మలు
- కొండపల్లి బొమ్మల కళకు వన్నె తెచ్చేలా ఉత్సవాలు
- కళాకారుల సంక్షేమానికి సమష్టిగా పెద్దపీట
- ఏటా అంబరాన్ని తాకేలా మూడు రోజుల పాటు ఉత్సవాలు
- కొండపల్లి ఖిల్లా అభివృద్ధికీ ప్రభుత్వం ప్రత్యేక కృషి
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- 250 మంది కళాకారుల ప్రదర్శనతో ఆకట్టుకున్న కొండపల్లి కార్నివాల్

9 లో

-విజయవాడ, మనంబ్యూరో







## భవన నిర్మాణ కార్మికులు పేర్లు నమోదు చేసుకోవాలి



5 లో



# కేంద్ర మంత్రి చొరవతో కేంద్ర పథకాలు

వివరాలు మెయిన్‌లో...

# గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కూటమి నాయకులు



మైలవరం ఏప్రిల్ 19 మనం న్యూస్‌: స్థానిక మండలం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు కూటమి నాయకులు, గౌడ్ సంఘనేతల ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధులుగా, అణగారిన వర్గాలకు, సామాజిక న్యాయనేతగా, బలహీన వర్గాలకు అండగా ఉన్న ఆయన పోరాటపటిమను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గౌడ సంఘ నేతలు, కార్యకర్తలు, తెలుగు యువత పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీమన్నారాయణుడి మహా యజ్ఞ కార్యక్రమాలు



మనం న్యూస్ కోడూరుః అభినవ మేల్కోటగా పేర్గాంచిన కృష్ణాజిల్లా దివిసీమ కోడూరు మండలంలోని ఉల్లిపాలెం గ్రామంలో కోలువైఉన్న శ్రీమన్నారాయణ స్వామి వారి దేవాలయాలో శ్రీమన్నారాయణ మహాయజ్ఞ కార్యక్రమాలు ఆదివారం ఉదయం వైభవంగా ప్రారంభమైనాయి. ఆలయ నిర్వాహకులు అష్టాక్షరి సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శటగోపాముని రామానుజ జీయర్, మేల్కొటే , కర్ణాటక శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రంగ రామానుజ జీయర్, భీమవరం శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామి వార్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహా యజ్ఞ కార్యక్రమాలను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, విజయలక్ష్మి దంపతులు ప్రారంభించారు రామానుజ జీయర్ స్వామి వారు ఎమ్మెల్యే దంపతులకు సాదర స్వాగతం పలికారు అనంతరం శ్రీ విశ్వక్సేన ఆరాధనమూ తదితర పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు స్వామి వారు ఎమ్మెల్యేకి ఈ పది రోజులు జరిగే కార్యక్రమాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో బూరగడ్డ హరినాథ్ బాబు, మద్దాలి ప్రసాదు, అన్నం సురేంద్రనాథ్, యోగానంద్, కోట వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# పవన్ ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ పూజలు

మనం న్యూస్ కోడూరుః రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ దంపతులు ఆదివారం ఉల్లిపాలెం శ్రీమన్నారాయణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఎన్ టి సంబంధిత సమస్యతో శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కళ్యాణ్, త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో మళ్లీ ప్రజల్లోకి రావాలని కోరారు.ఆ శ్రీమన్నారాయణ స్వామి వారి ఆశీస్సులు పవన్ కళ్యాణ్ కు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ త్రిదండి అష్టాక్షరి జీయర్ స్వామి,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



# నగరంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు



విజయవాడ తూర్పు ఏప్రిల్ 19 (మనం న్యూస్ )ః వేసవిలో ఎండలు భగభగ మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి నగరంలోని ముఖ్య ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎన్టీఆర్ .జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి.లు శ్రీమతి షిరీన్ బేగం, ఎన్.సూర్యచంద్ర రావు పర్యవేక్షణలో నాల్గవ ట్రాఫిక్ ఏ.సి.పి. పావన్ కుమార్ ఆద్వర్యంలో నాల్గవ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు వారి సిబ్బందితో కలిసి ముఖ్యమైన జంక్షన్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. నాల్గవ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో ఎనికెపాడు జంక్షన్ సెంటర్ వద్ద చలివేంద్రాలను ప్రారంభించి ప్రజల దాహార్తి తీర్చడానికి మజ్జిగ పంపిణీ చేసారు.

# వాంబే కాలనీలో ఎంపీ లాడ్స్ నిధులు రూ. 75 లక్షలతో కమ్యూనిటీ హాల్కు శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని (చిన్ని) ఎమ్మెల్యే బోండా ఉమా

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః సెంట్రల్ 60వ డివిజన్ వాంబే కాలనీలో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నిరుపేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి కేటాయించిన రూ. 75 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తో కలిసి ఘనంగా శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.పేద క్రైస్తవ సోదరులు, బడుగు బలహీన వర్గాల సామాజిక అవసరాలను గుర్తించి, పోస్టర్స్ అసోసియేషన్ విన్నపం మేరకు ఎంపీ కేశినేని చిన్ని తక్షణమే స్పందించి తన ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా ఈ భారీ మొత్తాన్ని కేటాయించారు. ఈ నిధులతో నిర్మించబోయే క్రిస్టైన్ కన్వెన్షన్ సెంటర్ అందుబాటులోకి రావడం వల్ల స్థానిక నిరుపేదలు తమ శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు మరియు ప్రార్థనలను అతి తక్కువ ఖర్చుతో గౌరవప్రదంగా నిర్వహించుకోవడానికి వీలవుతుందని ఎంపీ తెలిపారు. నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమా సమన్వయంతో ముందుకు సాగుతున్నారని, కూటమి ప్రభుత్వ హయాంలో నిధుల కొరత లేకుండా ప్రతి గడపకూ అభివృద్ధి ఫలాలు అందజేస్తామని నేతలు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో పనిచేస్తుందని వారు పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు కంచి దుర్గ, టీడీపీ సీనియర్ నాయకులు నవనీతం సాంబశివరావు, క్లస్టర్ ఇంచార్జి కంచి ధనశేఖర్,డివిజన్ ప్రెసిడెంట్ బెవర సూరి, నాగరాజు కూటమి పార్టీల నాయకులు, పోస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గాబేరియాల్,రత్నబాబు ,ఆదిబాబు,వాసు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.



# చట్ట సభలలో ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి



## ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్

**గాంధీనగర్ ఏప్రిల్ 19 మనం న్యూస్:** చట్టసభలలో ఓబీసీ రిజర్వేషన్లు కల్పించాలనీ ఏపీ శాసనసభ తీర్మానం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయించాల్సిన బాధ్యత చంద్రబాబు ప్రభుత్వానిదేనని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు . ఆదివారం స్థానిక గాంధీనగర్ లో ఒక హోటల్ లో జరిగిన ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ సంక్షేమ సంఘం విస్తృత స్థాయి సమావేశం లో వరప్రసాద్ యాదవ్ ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ జి.రామ్మోహన్ రావు అధ్యక్షత వహించారు. వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 44% అమలు చేయాలనీ దీనికోసం రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఎం .చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని, మహిళా బిల్లు పై రాజకీయ పార్టీలకు లేఖ లు వ్రాసిన సిఎం చంద్రబాబు నాయుడు ఓబీసీ రిజర్వేషన్ లపై అన్ని పార్టీలు పై ఒత్తిడి తేవాలని వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు బిసి కుల వృత్తి దారులకు ఎన్ బీ సీ ఎఫ్ డి సి రుణాలు మంజూరు కు సీఎం చంద్రబాబు నాయుడు బ్యాంకర్ల తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు ఓబీసీ మహిళా సంఘం ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ ఆదరణ పథకం ద్వారా రాష్ట్రంలో బీసీ వర్గాలకు అధునాతన చేతి వృత్తుల పరికరాలు అందించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నవ సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓబీసీ కులాల అభివృద్ధికి సాధికారత దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సంక్షేమ సంఘం విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి బత్తుల కాశీవిశ్వనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయవాడ నగర మహిళా అధ్యక్షురాలు రూప, రాష్ట్ర ఓబీసీ యువజన సంఘం ఉపాధ్యక్షుడు ఎం.సంతోష్ కుమార్ తదితరుల ుప్రసంగించారు. ఓబీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండారు తిరుపతి రావు, నందిగామ నియోజక వర్గ ఉపాధ్యక్షులు గా నూతక్కి విజయ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా కళ్యాణ్ లకు నియమక ఉత్తర్వులు వరప్రసాద్ యాదవ్ అందచేసారు.

# ప్రతిపక్ష తప్పుడు ఆరోపణలకు సమాధానం అభివృద్ధితో చెప్తా



## ఎమ్మెల్యే బోడే ప్రసాద్

**పెనమలూరు ఏప్రియల్ 19 (మనం న్యూస్)ః** పెనమలూరు నియోజకవర్గంలోని వణుకూరు గ్రామం నుండి మద్దూరు గ్రామం వరకు నూతన రహదారి నిర్మాణానికి రూ.7 కోట్ల 20 లక్షల నిధులతో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కూటమి నేతలు, అధికారులతో కలిసి రహదారి నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిజమైన ప్రజాప్రభుత్వమని పేర్కొన్నారు. గోశాల, వణుకూరు, మద్దూరు గ్రామాల ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రూ.7 కోట్ల 20 లక్షల వ్యయంతో 7 మీటర్ల వెడల్పు రహదారి నిర్మాణం ప్రారంభించడం సంతోషకరమన్నారు. గోశాల ప్రధాన సెంటర్లో ఆక్రమిత నిర్మాణాల విషయంలో పారదర్శకత పాటిస్తామని, కులమతాలకు అతీతంగా ప్రజల ఆమోదంతో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన తెలిపారు. నిజంగా నిరాశ్రయులైన వారికి కంకిపాడు మండలం వేల్పూరు గ్రామంలో 2 సెంట్ల భూమిని ప్రభుత్వం తరఫున కేటాయిస్తామని హామీనిచ్చారు. ప్రతిపక్ష వైసీపీ నాయకులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, వారికి అవగాహన కల్పించడం రాజకీయ నాయకుల బాధ్యత అని, స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను మోసం చేసే వారికి సమాధానం చెప్పేందుకు సమయం వృథా చేయనని, అభివృద్ధితోనే సమాధానం ఇస్తానని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు. వణుకూరు-మద్దూరు రహదారికి అనుసంధానంగా ప్రధాన మురుగుకాల్వ నిర్మాణం కోసం రూ.1 కోటి నిధుల మంజూరు కోసం ప్రభుత్వాన్ని కోరుతున్నానని, ఆ పనిని కూడా త్వరలో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 'దిశ' కార్యక్రమాన్ని ప్రారంభించిన గోద్రెజ్ అగ్రోవెట్

**గుంటూరు ఏప్రిల్ 19 మనం న్యూస్:** పరిశోధన, అభివృద్ధిపై దృష్టి సారించిన ప్రముఖ ఆహార, వ్యవసాయ వ్యాపార సంస్థ అయిన గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్, తన మూడో ఎడిషన్'ఉమెన్ ఇన్ అగ్రికల్చర్ సమ్మిట్' వేదికగా 'దిశ' అనే మహిళా కెరీర్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. అందరినీ కలుపుకునిపోయేలా, భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా వ్యవసాయ రంగంలో నైపుణ్యం కలిగిన వారిని తయారు చేయాలనే కంపెనీ నిబద్ధతను ఈ కార్యక్రమం మరింత బలోపేతం చేస్తుంది. గోద్రెజ్ అగ్రోవెట్ చేపట్టిన సీఎస్ఆర్ చొరవ అయిన ఈ దిశ కార్యక్రమం బీఎస్సీ అగ్రికల్చర్, దానికి అనుబంధ విభాగాల్లో విద్యను అభ్యసిస్తున్న మహిళల్లో ఉపాధి అవకాశాలను పెంచేలా ఒక క్యాంపస్-టు-కార్పొరేట్ ఫినిషింగ్ స్కూల్ తరహాలో రూపొందింది. ఇది సేల్స్, కమ్యూనికేషన్, వృత్తిపరమైన సన్నద్ధత వంటి రంగాలలో పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి పెడుతుంది. తద్వారా వారు తమ వృత్తిపరమైన కెరీర్ను సులభంగా ప్రారంభించడానికి వీలవుతుంది. 1ఎం1బి ఫౌండేషన్, ఇక్కా లెర్నింగ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమలు అవుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే తెలంగాణ,



ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వ్యాప్తంగా 276 మందికి పైగా మహిళా విద్యార్థినులు శిక్షణ పొందారు. వీరిలో పలువురు ప్రముఖ సంస్థలలో ఉద్యోగాలు కూడా సాధించారని గోద్రెజ్ అగ్రోవెట్ ఎండీ, సీఈఓ సునీల్ కటారియా తెలిపారు.

# గురత్వం దేవుడే ఇచ్చిన గొప్పవరం

**మైలవరం ఏప్రిల్ 19 మనం న్యూస్ః** స్థానిక శాంతినగర్ లోని ఆర్ సి ఎం విచారణ దేవాలయ ప్రాంగణంలో, విచారణ గురువు రెవ ఫా ' కె. అనిల్ ఫ్రాన్సిస్ తన యొక్క 20 వ గురు పట్టాభిషేక వార్షికోత్సవాన్ని ఘనముగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా సమిష్టి దివ్య పూజాబలి లో పాల్గొన్న విశిష్ట అతిధి గురువు రెవ ఫా లాము జయరాజు (నూజివీడు వికార్ ఫారెన్ ) ప్రసంగిస్తు దేవునికి మనిషికి మధ్య వారధిలా నిలుస్తూ, మనిషిని దేవుని మార్గంలో నడిపేవాడే గురువని, దేవుని అభిషేక వరములు కలిగిన ఈ గురుత్వ జీవితంలో (సన్యాసులుగా ) ఎన్నో శ్రమలు కష్టాలు అవమానములు వుంటాయని ఇదొక ముళ్లపాన్పు అని, అన్నిటిని ఎదుర్కొంటూ దేవుని ప్రేమను ప్రజలకు పంచుతూ, దైవ ప్రేషిత కార్యములు ఓనర్చూతు, దివ్య సంస్కారాలు అందిస్తూ ముందుకు కొనసాగటమే గురుత్వం అని భోదించారు. అనిల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ ఈ గురు యాజకత్వంలో ఎంతో సేవ చేసుకునే అదృష్టం కలిగిందని ఇందులకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో 13 మంది వివిధ విచారణ ల గురువులు పాల్గొన్నారని, సిస్టర్స్, ఉపాధ్యాయ ఉపదేశకులు, సంఘ పెద్దలు, మరియదళ సభ్యులు, మదర్ తెరిసా యువతీ యువకులు, 16 సంఘాల స్థానిక విచారణ విశ్వాసులు పాల్గొన్నారు.




# పెద్దాపురం వద్ద బైక్ ప్రమాదం



**వీరులపాడు, ఏప్రిల్ 19, మనం న్యూస్ః** వీరులపాడు మండలం లో గల పెద్దాపురం గ్రామ మెయిన్ రోడ్డు వద్ద ఆదివారం రోజు బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లబోతుల శీను(55) అనే వ్యక్తి పెద్దాపురం గ్రామం నుండి గూడెం మాధవరం వైపు తన బైక్ పై వెళ్తున్నాడు. పెద్దాపురం క్రాస్ రోడ్ సమీపంలోకి రాగానే బైక్ అదుపుతప్పి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు బలమైన గాయం కావడంతో రక్తస్రావమై స్ప ృహ కోల్పోయారు. వెంటనే గమనించిన స్థానికులు 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. క్షతగాత్రుడిని మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# పగిలినమంచినీటి పైపులు



**తాడేపల్లి, ఏప్రిల్ 19, మనం న్యూస్ః** కృష్ణ నగర్ పైలెట్ ప్రాజెక్టు నుండి కృష్ణ నగర్ పాత పంచాయతీ కార్యాలయం వద్ద గల ఓవర్ హెడ్ ట్యాంక్ కు వెళ్లే మంచినీరు సరఫరా అయ్యే మెయిన్ పైప్ లైన్ డాల్డా కంపెనీ, ప్రజాశక్తి ప్రింటింగ్ ప్రెస్ ప్రాంతాల్లో పగిలిపోయింది. ఫలితంగా ప్రజలకు అందుకున్న మంచినీరు మురుగునీరుతో కలిసి వెళ్తుంది. మంచినీరు దుర్వాసన విడుదలడంతో పాటు తాగలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఓ వర్ హెడ్ ట్యాంక్ నుండి ప్రకాష్ నగర్, డోలాస్ నగర్, గాంధీ నగర్, ప్రభు నగర్, ఇస్లంపేట, జగజ్జీవన్ రావు కాలనీ, తెల్ల కోరి ప్రాంతాలకు మొరుగుతూ కూడిన మంచినీరు సరఫరా కావడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీరు కలుషితంకావడంతో డయేరియా లాంటి వ్యాధులు వస్తాయేమోనని భయపడుతున్నారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన పట్టించుకోవటం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పైన పేర్కొన్న ప్రాంతాల్లో సుమారు 10 వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. మీరందరూ కలుషితమైన నీరు తాగలేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ప గిలిన పైప్లైన్ రిపేర్లు పూర్తిచేసి, ప్రజలకు మంచినీరు సక్రమంగా అదే విధంగా చూడాలని స్థానికులు కోరుతున్నారు. డల్డా కంపెనీ ప్రాంతంలో పగిలిపోయిన మంచినీటి పైపులైన్ వెంటనే అధికారు లు మరమ్మత్తులు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బురుగ వెంకటేశ్వర్లు, నాయకులు వేముల దుర్గారావు కోరారు. వారం రోజుల నుండి ఈ ప్రాంతంలో ఇళ్ల లోకి కలుషిత నీరు సరఫరా కావడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. అధి కారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి



పెనమలూరు ఏప్రియల్ 19 (మనం న్యూస్): సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా పెనమలూరు నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలను స్థానిక శాసన సభ్యులు బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పెనమలూరు మండలంలోని పోరంకి గ్రామ కార్యాలయంలో గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఎమ్మెల్యే బోడె ప్రసాద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న పలు త్యాగాలకు నిదర్శనమని 1954లో అప్పటి కాంగ్రెస్ గవర్నమెంటు మద్యపానం నిషేధం అమలు చేస్తే అప్పట్లో కల్లు గీత సత్యాగ్రహ ఉద్యమానికి రథ సారధై ప్రజలను ప్రభావితం చేశారని తర్వాత ఆ ప్రభుత్వం కుప్పకూలడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం జోక్యంతో మద్యపాన నిషేధం రద్దు చేయబడిందని దీనిపై అప్పట్లో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నిరాటంగా నెగ్గిందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న 1909 లో ,16వ తేదీన శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో జన్మించి 1940 సంవత్సరంలో గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమంలో మరియు 1942లో క్విట్ ఇండియా ఉద్యమంతో పాటు అనేక ఉద్యమ పోరాటాలులో పాల్గొని జైలు జీవితం కూడా గడిపి స్వాతంత్ర ఉద్యమానికి కారకుడిగా నిలిచారని, ఈ ఉద్యమాలు తర్వాత స్వాతంత్రం వచ్చిన సమయంలో 1948లో తొలిసారిగా విశాఖపట్టణం నియోజకవర్గం నుండి అభ్యర్థిగా శాసనసభ్యులు ఎన్నిక అవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. లచ్చన్న వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలో పలుచోట్ల మజ్జిగ పంపిణీ చేసినట్లు శివరామ ప్రసాద్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి, దుర్గగుడి పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకర్ బాబు, ఏఎంసీ చైర్మన్ కొండ ప్రవీణ్, పెనమలూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు, మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద ప్రసాద్, బుర్ర వెంకట్ షేక్ సలీం, మధు రామకృష్ణ, తుమ్మల రామ్ కుమార్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేనాని ఆరోగ్యం కోసం వాడవాడలా ప్రత్యేక పూజలు



## చిల్లపల్లి పిలుపు,కదిలిన జనసైన్యం

తాడేపల్లి, ఏప్రిల్ 19, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ కు శాస్త్ర చికిత్స జరిగిన సందర్భంగా జనసేన పార్టీ మంగళగిరి ఇంచార్జ్, ఆప్కో చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం నుండి తాడేపల్లి మండల పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో జన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తాడేపల్లి పట్టణ 19 వ వార్డు ఉపాధ్యక్షులు వీరిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 8.30 సీతానగరం ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంటీఎంసీ ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్, వెయ్యికి పైగా సభ్యత్వాలు చేసిన సాధక్ జొన్న రాజేష్ పాల్గొన్నారు. అనంతరం ఎంటిఎంసి ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్ మాట్లాడుతూ జనసేనాని ఒక మానవతావాది అని.. త్వరగా కోలుకొని మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఉదయం 9 గంటలకు జనసేన పార్టీ ఉండవల్లి గ్రామ ఉపాధ్యక్షులు నక్క రాజేష్, జనసేన ఉద్యమి దుట్టా దినేష్ ఆధ్వర్యంలో పోలకంపాడు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అతిథిగా వచ్చిన జొన్న రాజేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కోలుకుంటు న్నారని, అభిమానుల పూజలు, వారి ఆశీస్సులు తమ నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మెండుగా ఉన్నాయని.. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి దేవాలయంలో జనసైనికులు వీర మహిళలు ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. తదుపరి 9 గంటల 20 నిమిషాలకు జనసేన ఉద్యమి, సీనియర్ జనసేన నాయకులు గుర్రాల శేషగిరి, గాజుల సాయి తేజ ఆధ్వర్యంలో ఉండవల్లి గ్రామంలోని శివాలయంలో అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరిశెట్టి శివజ్యోతి,సమ్మెట గోపి, నూతక్కి సురేష్, బండేటి గోపి,పచ్చా హరవర్ధన్,మోటేపల్లి వినయ్,జొన్న చరణ్,జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# గౌతు లచ్చన్న 20వ వర్ధంతి పూలమాలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



విజయవాడ సెంటర్, ఏప్రిల్ 19 (మనం న్యూస్ ): ఆదివారం సింగ్ నగర్ లోని సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయం. గౌడ సంగం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు ఉద్యమకారుడు, సంఘ సంస్కర్త గౌతు లచ్చన్న 20వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా:- ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండాఉమా మహేశ్వర రావు పాల్గొని సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.సర్దార్ గౌతు లచ్చన్న జీవితం నేటి రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, యువతకు ఒక మార్గదర్శకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో ఆయన చేసిన త్యాగాలు, పోరాటాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు, రైతు సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని, రైతుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు.సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి విశేషమని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని చెప్పారు. రాజకీయాలను వ్యక్తిగత లాభాల కోసం కాకుండా ప్రజల సేవ కోసం వినియోగించాలనే సందేశాన్ని గౌతు లచ్చన్న తమ జీవితంతోనే ఇచ్చారని. సమాజంలో యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని, నిస్వార్థ సేవా భావంతో పని చేస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారా మాత్రమే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అదేవిధంగా గౌడ సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు కూడా సర్దార్ గౌతు లచ్చన్న సేవలను స్మరించుకుని ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు, గౌడ సంగం సభ్యులు ఆయన జీవిత విశేషాలను వివరించి, ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో :- సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, మాజీ కార్పొరేటర్ పిరియ జగదాంబ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మరకా శ్రీనివాస్ యాదవ్, బీసీ సెల్ సెంట్రల్ నియోజకవర్గ అధ్యక్షులు ఇప్పిలి మోహన్, పిరియ సోమేశ్వరరావు, అమర్నాథ్ గౌడ్, బెజవాడ తిరుపతి గౌడ్, పలగాని శివ, పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత గౌతు లచ్చన్న



## తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు ఏప్రియల్ 19 (మనం న్యూస్): గౌతులచ్చన్న వర్ధంతి సందర్భంగా ఉయ్యూరు టౌన్ పార్టీ అధ్యక్షులు జంపాన గురునాథరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత భారతదేశంలో సర్దార్ అనే పిలిపించుకున్న వ్యక్తి గౌతు లచ్చన్నని, వివి గిరి, నేతాజీ సుభాష్ చంద్రబోస్, గోగినేని రంగా తో పాటు స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొన్న మహానీయుడు గౌతులచ్చన్న అని ఆయన తెలియజేశారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవి లచ్చన్న చేశారని, లచ్చన్న తన గురువు కోసం సీటును త్యాగం చేసిన మహనీయుడు నేటి సమాజానికి ఆదర్శమని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు వల్లభనేని సత్యనారాయణ, జంపాన పూర్ణచంద్ర రావు, అబ్దుల్ కుద్దూస్, ఉయ్యూరు పిఎసి చైర్మన్ కూనప రెడ్డి వాసు, జంపన వీర శ్రీనివాస్, సయ్యద్ అజమతుల్లా, రాజులు పాటి ఫణి, పంద్రాజు చిరంజీవి, భాస్కర్, చలపాటి శ్రీను,అబ్దుల్ నజీర్, అప్పలనాయుడు, సుబ్బారావు, కొలగాని సాంబశివరావు, మణి, ఆసిఫ్, మస్తాన్, నూరు,చింతయ్య, తిరుపతి రావు, కుటుంబరావు, ప్రసాద్ తదితరులు పాల్గొని రాజేంద్రప్రసాద్ని సన్మానించారు.

# రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు కరపత్రాలను విడుదల

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 19 (మనం న్యూస్)అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ ) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కోటపకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరుతూ. దాసరి భవన్లో ఏఐవైఎఫ్ రాష్ట్ర



కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. విలేకరుల సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి. సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎం. యుగంధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్. సుభాని మాట్లాడుతూ.విద్య వైజ్ఞానిక శాస్త్రీయ సంస్కృతికి రాజికియ శిక్షణ తరగతులు యువతకు రాజకీయ, సిద్ధాంత, సామాజిక అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ తరగతులు జూన్ 1నుండి5 తేదిలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగ విలువలు, లౌకికత, ప్రజాస్వామ్య పరిరక్షణ, శ్రమజీవుల హక్కులు, విద్య-ఉపాధి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు వంటి కీలక అంశాలపై బోధనలు, చర్చలు జరగనున్నాయని వివరించారు.దేశంలోనే కాకుండా రాష్ట్రంలో కూడా నిరుద్యోగ సమస్య తీవ్రమవుతూ యువతను తీవ్ర నిరాశకు గురిచేస్తోందని తెలిపారు. ఉద్యోగ అవకాశాల లేమి, కాంట్రాక్టు విధానాల పెరుగుదల, ప్రైవేటీకరణ విధానాల వల్ల యువత భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, యువతను మోసం చేశాయని విమర్శించారు.లఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కొంగర శ్రీనివాసులు,వై.బాబీ, కొన్న శ్రీనివాస్ లంకా గోవిందరాజులు పోతుల ప్రభాకర్ రాష్ట్ర సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ విద్యార్థులకు అండగా బొండా సిద్ధార్థ



- విద్యార్థినీలకు పి -4 పథకం ద్వారా రూ. 36,000 ఆర్థిక సహాయం

**విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః** మొగల్రాజపురం లోని ప్రభుత్వ విప్, సెంట్రల్ బొండాఉమా మహేశ్వర రావు నివాసం వద్ద. సెంట్రల్ చెందిన మైనారిటీ కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యార్థినీలు ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరంలో చదువుతున్న షేక్ సుబాని, షేక్ నఫీసా, షేక్ ఫరహా సుల్తానలకు పుస్తకాల కొనుగోలుకు అవసరమైన 36,000 ఆర్థిక సహాయాన్ని మార్గదర్శకంగా పి -4 పథకం ద్వారా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ అందజేశారు.ఈ సందర్భంగా బొండా సిద్దార్థ మాట్లాడుతూ: విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం కావాలంటే విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం అత్యంత అవసరమని, ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో పి 4 పథకంలో భాగంగా బొండా ఉఉమా ఆదేశాల మేరకు ఇలాంటిసహాయ చేపడుతున్నామని.ముఖ్యంగా మైనారిటీ మరియు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రోత్సహించడం తమ లక్ష్యమని,పుస్తకాలు, ఫీజులు వంటి అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను గుర్తించి వారికి సహాయం అందించడం ద్వారా వారి లక్ష్యాలకు చేరువ చేయాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రయత్నిస్తున్నామని.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు,అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు, ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ మరిన్ని అవసరమైన కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ సహాయం అందుకున్న విద్యార్థినీలు మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి సహాయం తమకు ఎంతో ఉపయుక్తమైందని, కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుజనా ఫౌండేషన్ మొబైల్ మెడికల్ క్యాంప్‌లో వాస్క్యులర్ వైద్య సేవలు




**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః** విద్యాధరపురం గుప్తా సెంటర్ షాదీ ఖానా సుజనా ఫౌండేషన్ మొబైల్ మెడికల్ క్యాంపు రెండో రోజు కొనసాగింది. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన ఉచిత మొబైల్ మెడికల్ క్లినిక్ కు విశేష సంఖ్యలో స్థానికులు వచ్చారు.. ఈ క్యాంప్ ద్వారా పలు ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వైద్య పరీక్షలు, చికిత్స సహాయం తో పాటు మందులు కూడా ఉచితంగా అంద చేశారు. ఈ క్యాంపు లో అమ్మ హాస్పటల్ వాస్క్యులర్ సర్జన్ శశిధర్ ఆధ్వర్యంలో వేరికోస్ వెయిన్స్ రోగులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు.శంకర్ నేత్ర చికిత్సాలయం వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. స్వర మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి టీమ్ మెడికల్ టీమ్ క్యాంప్ కు సహకరించారు. కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ ప్రతినిధులు వెంకట రమణ, కిరణ్ , హరీష్ లతో పాటు సుజనా మిత్ర కోఆర్డినేటర్లు. పాల్గొన్నారు.

# బిచ్చగత్తె బాలుడి కిడ్నాప్

- 24 గంటల్లోనే ఛేదించిన పోలీసులు
- అభినందించిన కృష్ణా జిల్లా ఎస్పీ

**(విజయవాడ,మనం న్యూస్)ః** గన్నవరం సబ్ డివిజన్ పరిధిలోని పెనమలూరు పోలీస్ స్టేషన్లో నమోదైన 10 నెలల బాలుడు కిడ్నాప్ కేసును కేవలం 24 గంటల్లోనే కృష్ణా జిల్లా పోలీసులు ఛేదించారు. బాలుడిని సురక్షితంగా కన్నతల్లి ఒడికి చేర్చి ఆ తల్లి కళ్ళల్లో ఆనందం నింపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్వాపరాలను జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు వివరించారు. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన మాదాసు సుమమ్మ భిక్షాటన నిమిత్తం విజయవాడ, ఆటోనగర్లో ఇ టీ స్టాల్ వద్దకు వచ్చింది. అక్కడ గుర్తు తెలియని ముగ్గురు మహిళలు, ఇద్దరు మగ వ్యక్తులు ఆమెతో మాటలు కలిపి తమ వద్ద పాత బట్టలు ఉన్నాయని, తమతో వస్తే ఇస్తామని చెప్పి ఆటోలో ఎక్కించుకొని తీసుకువెళ్లారు. కంకిపాడు ఫ్లైఓవర్ వద్ద కాలకృత్యాలకి వెళ్దామని సుమమ్మకి మాయ మాటలు చెప్పి ఆటోలో నుండి దింపి ఆమెను అక్కడే వదిలేసి ఆమెకు



గల పది నెలల బాలుడిని ఎత్తుకుని పోయారు. దీనిపై సదరు మహిళ ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన పోలీసులు తమదైన శైలిలో వారిని గుర్తించి బాలుడిని సురక్షితంగా తల్లి చెంత చేర్చారు.

# నేడు పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్,20,19,(మనం న్యూస్)ః** ఈ నెల 20వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపడుతునున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అదేవిధంగా డివిజనల్, మండలస్థాయిలో రెవెన్యూ క్లినిక్ లు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజలు తమ రెవెన్యూ అర్జీలను ఈ క్లినిక్లలో అందజేయాలని



సూచించారు. అర్జీదారులు తమ అర్జీలను Meekosam. ap. gov. in వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రజలను చైతన్యవంతం చేయడం బేష్



**గుంటూరు, ఏప్రిల్, 19,(మనం ప్రతినిధి)ః** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈ రోజు పెదకాకాని రోడ్డు లోని కిమ్స్ శిఖర హాస్పిటల్, ఒమేగా హాస్పిటల్ మరియు గుజ్జనగుండ్ల సెంటరులోని శ్రేష్ఠ హాస్పిటల్ నందు అగ్నిప్రమాదాలపై మాక్ డ్రిల్ మరియు అవగాహన కార్యక్రమము నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగముగా పెదకాకాని రోడ్డు లోని కిమ్స్ శిఖర హాస్పిటల్, ఒమేగా హాస్పిటల్ మరియు గుజ్జనగుండ్ల సెంటరులోని శ్రేష్ఠ హాస్పిటల్స్ యాజమాన్యానికి, డాక్టర్లకు మరియు పనిచేసి సిబ్బందికి అగ్ని ప్రమాదం ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షితంగా బయటకు వచ్చే విధానమును అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ ద్వారా తెలియచేసినారు. హాస్పిటల్స్ నందు అగ్నిప్రమాదము జరిగినప్పుడు వారి వారి ప్రమాద ప్రదేశముల నుండి సేఫ్ అసెంబ్లీ పాయింట్ వరకు క్రమబద్ధమైన, సురక్షితముగా ఏవిధముగా చేరుకోవాలో రెస్క్యూ మెథడ్స్ ను అగ్నిమాపక సిబ్బంది డెమో ద్వారా తెలియచేయడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ మెడికల్ మరియు హెల్త్ ఆఫీసర్,గుంటూరు కె. విజయ లక్ష్మీ, రీబనల్ ఫైర్ ఆఫీసర్, జోన్-ఐఐఐ, గుంటూరు ఎమ్. ఏ. క్యూ. జిలానీ, జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి, గుంటూరు ఎమ్. శ్రీనివాస రెడ్డి, గుంటూరు-1 అగ్నిమాపక కేంద్రము, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కె. కృష్ణారెడి , గుంటూరు-2 అగ్నిమాపక కేంద్రము, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. శ్రీనివాస రావు మరియు గుంటూరు-1, గుంటూరు-2 కేంద్రముల సిబ్బంది పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులు పేర్లు నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ



**గుంటూరు, ఏప్రిల్ 19 : (మనం న్యూస్ ప్రతినిధి)ః** భవన నిర్మాణ కార్మికులు తమ పేర్లను సమీపంలోని కార్మికశాఖ కార్యాలయములో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ కోరారు.ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు పునః ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. వివాహ కానుకగా రూ.20 వేలు, ప్రసూతి సహాయంగా రూ.20 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్య క్రియలకు రూ.20 వేలు అందించే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు.ఈ నాలుగు సంక్షేమ పథకాలను పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులకు అమలు చేయాలని నిర్ణయించారని,స్వర్ణ గ్రామ,స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాకు డబ్బులు జమచేసే విధంగా అమలు చేయడం జరుగుతోందని వివరించారు.ఈ సంక్షేమ పథకాలకు అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులు తమ గుర్తింపు కార్డు,ఇతర ధృవీకరణ పత్రాలతో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయం డిజిటల్ సెక్రటరీ,ఎడ్యుకేషనల్ సెక్రటరీల ద్వారా ఆర్జీ దాఖలు చేయవచ్చని సూచించారు. జిల్లాలో భవన నిర్మాణ రంగంలో పనిచేసే 18 నుంచి 60 సంవత్సరాల లోపు వయస్సు గల కార్మికులందరూ దగ్గరలోని కార్మికశాఖ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డు పొందాలని తెలిపారు.ప్రస్తుతం గుర్తింపు కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికులు తమ గుర్తింపు కార్డును నవీకరించుకోవాలని కోరారు.భవన నిర్మాణ సంక్షేమ బోర్డు అందజేసే సంక్షేమ పథకాలకు గుర్తింపు కార్డు కలిగిన కార్మికులు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు.

# మున్సిపల్ కార్మికుల ఆకలి కేకలు



## 9 రోజులు గడిచినా అందని వేతనాలు

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర లో కీలకమైన పారిశుద్ధ్య కార్మికుల ఎడల కూటమి సర్కార్ నిర్లక్ష్యం. మహిళల ఉద్ధరణ పై మొసలి కన్నీరు, మహిళా కార్మికుల ఎడల చిన్న చూపు మున్సిపల్ కార్మికులకు తక్షణమే వేతనాలు ఇవ్వాలి.సిహెచ్ బాబురావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.విజయవాడ నగరంలో పలుచోట్ల బాబురావు మున్సిపల్ కార్మికులను కలుసుకొని, వారి బాగోగులు తెలుసుకున్నారు. 19 రోజులు గడిచినా. వేతనాలు అందక అర్ధాకలితో బతుకుతామన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపున ఇంటి అద్దెలు, మరోవైపు బ్యాంకుల రుణాల చెల్లింపు, రవాణా చార్జీలు,విద్యుత్ బిల్లులు, పాలు, నిత్యవసర సరుకుల భారంతో , చేతిలో చిల్లి గవ్వలేక నానా అవస్థలు పడుతున్నామని తమ గోడు వ్యక్తం చేశారు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి పెంచకపోగా, ఉన్న వేతనాలు కూడా చెల్లించకపోవడం దారుణమని వాపోయార ంబాబురావు మాట్లాడుతూ.స్వర్ణాంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ముఖ్యమంత్రి, కూటమి నేతలు హడావిడి చేయటం తప్ప మున్సిపల్, పారిశుద్ధ్య కార్మికుల గోడు పట్టకపోవడం బాధాకరం. పారిశుద్ధ్య కార్మికులతో ఫోటోలు దిగిన ముఖ్యమంత్రి వారి వేతనాల బకాయిల గురించి నోరు మెదపకపోవడం గర్హనీయం విజయవాడ నగరంలోని ఐదువేల మందికి పైగా ఆప్కాస్ ,కాంట్రాక్ట్ తదితర కార్మికులకు ఇప్పటివరకు వేతనాలు అందలేదు.రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల్లోని 50 వేల మందికి పైగా పారిశుధ్య, ఇతర మున్సిపల్ కార్మికులకు వేతనాలు అందక అల్లాడుతున్నారు వీరిలో అత్యధిక మంది మహిళా కార్మికులు, బలహీన వర్గాల కార్మికులు, అయినా కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం వేలాది కోట్ల రూపాయలు అప్పులు తెస్తూ, అట్టడుగున ఉన్న కార్మికులకు సైతం వేతనాలు ఇవ్వకపోవడం అమానుషం.మహిళల ఉద్ధరణ , మహిళా బిల్లు గురించి ప్రచార ఆర్భాటం చేస్తూ మహిళా కార్మికులను అర్ధాకలికి గురి చేయటం పాలకులకు తగదు ఒకవైపున పట్టణాలలో పెనాల్టీలతో సహా ఇంటి పన్నులు బలవంతంగా వసూలు చేశారు, మళ్లీ 26- 27 అడ్వాన్స్ టాక్స్ వసూలు చేస్తున్నారు, కార్మికులకు మాత్రం వేతనాలు ఇవ్వకుండా కడుపు మాడ్చుతున్నారు.మున్సిపల్ శాఖ మంత్రి మున్సిపల్ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు ఉద్యోగులు, కార్మికులకు గత ప్రభుత్వం కంటే మెరుగైన రీతిలో వేతనాలు, సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, నేడు నమ్మకద్రోహం చేస్తున్నది పిఆర్సి నియమించలేదు, బకాయిలు చెల్లించడం లేదు, గత ఒప్పందాలను అమలు చేయడం లేదు, బడా కాంట్రాక్టర్లకు మాత్రం అడ్వాన్స్ మొబలైజేషన్లు ఇస్తున్నది, కార్మికులకు మొండి చేయి చూపుతున్నది తక్షణమే మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి, హామీలను అమలు చేయాలి.కార్మికులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తున్నది, కార్మికులకు సిపిఎం అండగా నిలుస్తుంది అన్నారు

# నాడు - నేడు కార్యక్రమంతో గుణదల దావబుచ్చయ్య కాలనీలలో నూతన రోడ్ల ప్రజాభిప్రాయం సేకరించిన - తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్దార్థ



విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 19 (మనం న్యూస్)ః రోడ్లు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ సమగ్ర అభివృద్ధి ప్రజలతో నేరుగా మాట్లాడిన బొండా సిద్ధార్థ. ఆదివారం సాయంత్రం విజయవాడ సెంట్రల్ లోని 1వ డివిజన్ గుణదల నుండి దావబుచ్చయ్య కాలనీ వరకు 1.50 కోట్ల వ్యయంతో 1.2 కిలోమీటర్ల మేర నూతన తారు రహదారి నిర్మాణం, అలాగే 1వ డివిజన్ బీమశెట్టి కోటయ్య కాలనీలో 1.5 కిలోమీటర్ల మేర కనెక్టింగ్ సీసీ రోడ్లు నిర్మించడం జరిగింది, గత వైసీపీ ప్రభుత్వ కాలంలో కనెక్టింగ్ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం గుర్తించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, ప్రజల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని ఈ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడం జరిగింది, దీని ద్వారా కాలనీల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజల జీవన విధానంలో గణనీయమైన మార్పు వచ్చింది.ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటికి శాశ్వత పరిష్కారాలు అందించడం తమ ప్రభుత్వ ధ్యేయమని . కొత్తగా వేసిన రోడ్లతో ప్రజలు తమ దైనందిన పనులకు సులభంగా వెళ్లగలుగుతున్నారని, వాకింగ్, అత్యవసర సేవలు, స్కూల్, ఉద్యోగాలకు వెళ్లే వారికి ఎంతో ఉపయుక్తంగా మారిందని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ నాడు - నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, స్వయంగా రోడ్లపై నడుచుకుంటూ ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు, గత పరిస్థితులు, ప్రస్తుత అభివృద్ధి మధ్య తేడాను ప్రజల నుండే వినిపిస్తూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ప్రజలు కూడా నూతన రోడ్ల నిర్మాణంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి అభివృద్ధి పనులు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ:- 2024లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, పారదర్శక పాలన, వేగవంతమైన నిర్ణయాలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా అమలు చేస్తున్న పథకాలు రాష్ట్రానికి కొత్త దిశను చూపిస్తున్నాయని.అలాగే విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని, ఆధునిక సాంకేతికతను విద్యలో ప్రవేశపెట్టి యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు గత 21 నెలలుగా సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని, రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్, ఆస్పత్రులు వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేయడమే కాకుండా, ప్రజలకు అవసరమైన ప్రతి సమస్యపై స్పందిస్తూ ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయం అందిస్తున్నారని, నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషి ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తోందని అన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమానంగా అందిస్తూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కట్టుబడి పనిచేస్తోందని, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగుతాయని తెలియజేసారు.

# విద్యార్థులు తమ ప్రతిభను కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలకు ఉన్నత స్థానాలకు ఎదగాలి



## ప్రతిభ చూపిన జే ఆర్ సి విద్యాసంస్థలవిద్యార్థుల సన్మాన సభలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

జగ్గయ్య పేట ఏప్రియల్ 19 మనం న్యూస్ః ఇంటర్ పరీక్షలలో ప్రతిభ చూపి సత్తా చాటిన విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభను కొనసాగించి ఉన్నత శిఖరాలకు ఉన్నత స్థానాలకు ఎదగాలని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేటలోని జే ఆర్ సి విద్యా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న జే ఆర్ సి, అమ్మాని మరియు లైఫ్ స్కిల్స్ వొకేషనల్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు టౌన్ ఫస్ట్, సెకండ్, థర్డ్ ర్యాంకోస్తో పాటు డిస్ట్రిక్ట్ ఫస్ట్ మరియు స్టేట్ ర్యాంకులు సాధించడం గర్వకారణమని పేర్కొంటూ, ఆ ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మరియు టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉన్నత స్థానాలను అధిరోహించాలని అన్నారు.విద్యార్థులు ఏ దారిలో వెళ్తున్నారో తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు. తండ్రి రక్షకుడు, తల్లి సంరక్షకురాలు అనే భావనతో పిల్లలను సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించడం ఆనందదాయకమని, ఈ విజయాలు మరింత ఉన్నత శిఖరాలకు దారి తీస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ, విద్యార్థులను వారి ఆసక్తి ఉన్న రంగంలో చేర్చితే వారు తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు. తానే తన జీవితంలో అందుకు ఒక ఉదాహరణనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు , సెక్రటరీ కారస్పాండెంట్ పెనుగొండ వెంకట రాజీవ్ , ట్రెజరర్ చౌడవరపు రమేష్ , వైస్ ప్రెసిడెంట్ అప్పన ఉదయ భాస్కర్ , జాయింట్ సెక్రటరీ పెనుగొండ వెంకట సతీష్ పాల్గొన్నారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీరాముల ఈశ్వరయ్య సెట్టి , రంగాపురం నాగేశ్వరరావు , రంగాపురం శ్రీనివాసరావు , తూములూరి నరసింహరావు మరియు లైఫ్ స్కిల్స్ వొకేషనల్ జూనియర్ కాలేజీ యాజమాన్య సభ్యులు కుక్కడపు పాండు రంగారావు , వీరవల్లి కిరణ్ పాల్గొన్నారు. అదేవిధంగా ఒఖఙ కళాశాల ప్రిన్సిపాల్ జూటూరి వెంకటేశ్వర్లు (అబ్బులు) , వైస్ ప్రిన్సిపాల్ కొల్లా నాగ రమేష్ , లైఫ్ స్కిల్స్ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తంగెళ్ల వెంకటేశ్వరరాజు తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పార్టీ నాయకులు మైనేని రాధ , ర్యాంకర్ల తల్లిదండ్రులు మరియు ర్యాంకర్లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా టౌన్ ఫస్ట్, డిస్ట్రిక్ట్ ఫస్ట్ మరియు స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన అధ్యాపకులను మరియు మేనేజ్మెంట్ సభ్యులను ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

# డ్రగ్ టెస్టులు.. 25 మందికి పాజిటివ్!

ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 19,(మనం న్యూస్)ః ఏడీసీపీ రామకృష్ణ పర్యవేక్షణలో ఇబ్రహీంపట్నం పోలీసులు డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపారు. కొండపల్లి ప్రాంతంలో అనుమానిత వ్యక్తులపై నిఘా ఉంచి, శనివారం నిర్వహించిన తనిఖీల్లో 95 మందికి డ్రగ్ టెస్టులు చేశారు. వీరిలో 25 మంది మత్తు పదార్థాలు సేవించినట్లు నిర్ధారణ అయింది. పట్టుబడిన వారికి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి, మత్తుకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ముక్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సూచించినట్లు డ్రగ్స్ రహిత సమాజమే ఏర్పాటు చెయ్యాలనే లక్ష్యంగా ఈ దాడులు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ దుర్గారవు పాల్గొన్నారు.



# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నల్లచెరువు పునరుద్ధరణ



## తూటికాడ నిర్మూలన, పూడికతీతకు చర్యలు

**చందర్లపాడు,ఏప్రిల్ 19,(మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క ప్రతిష్టాత్మక 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చందర్లపాడు మండలం బొబ్బిళ్ళపాడు గ్రామంలోని నల్లచెరువులో తూటికాడ నిర్మూలన పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జలధార - జలహారతి అంశంపై దృష్టి సారించి చెరువు పునరుద్ధరణకు ముఖ్యమైన అడుగులు వేయడం జరిగింది. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా స్థలాన్ని సందర్శించి, చెరువులోని తూటికాడను తొలగించే పనులను ప్రారంభించారు. ఇది స్థానిక నీటి వనరుల సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణకు ఉదాహరణగా నిలుస్తుంది. జలధార - జలహారతి కార్యక్రమంలో కీలక ఆదేశాలు అదే సందర్భంలో జలధార జలహారతి కార్యక్రమం ఆధ్వర్యంలో బొబ్బిళ్ళపాడు నల్లచెరువులో కింది పనులు చేపట్టడానికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. చెరువు పూడికతీత పనులు,చెరువు గట్టు బలపరచుట,చెరువు గట్టుపై చెట్ల నాటుట జలవనరుల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు చందర్లపాడు మండలం ఎంపీడీఓ ఉపాధి హామీ సిబ్బందికి అంచనాలు తయారు చేయవలసిందిగా సూచించారు. ఈ పనులు ఉపాధి హామీ నిధులతో అనుసంధానం చేసి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక రైతులకు సాగునీరు అందుబాటు పెరగడంతోపాటు, భూగర్భ జలాలు పునరుద్ధరణ, పర్యావరణ సమతుల్యం కావడం జరుగుతుందని అధికారులు వ్యక్తం చేశారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల్లో భాగంగా నీటి వనరుల సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలనే సంకల్పంతో ఈ చర్యలు చేపట్టడం గమనార్హం. ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి నేతలు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బుద్దా వెంకన్న కి అభినందనలు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 (మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులను బుద్ధా వెంకన్న కి శుభాకాంక్షలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు ఈ కార్యక్రమంలో.కామ దేవరాజ్, కొట్టేటి హనుమంతరావు, చిన్న సుబ్బయ్య ,గుర్రంకొండ, నాగోతి రామారావు, గణప రాము , శివశర్మ, సురభి బాలు, పోతినేడి లోకేష్, మురుగుర్తి ఈశ్వర్, కొనికి కొండయ్య, ఏడుకొండలు, కొండ, వడ్డాది రమణ, పేరం సత్యనారాయణ, రాగల లక్షణ, బొడ్డుపల్లి శీను, తుపాకుల రమణమ్మ, బోదాల నంద కుమారి, పితాని పద్మ, కొల్లి శారద, ఎర్రమ శెట్టి పద్మ, నసీమా, దుర్గ, అపర్ణ, ప్రియా, తదితరులు పాల్గొన్నారు



# పద్మశాలి సంఘ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి పూర్ణచంద్రరావుకు ఘన సన్మానం





## ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహణ

**మంగళగిరి, ఏప్రిల్ 19, మనం న్యూస్:** పద్మశాలి సంఘ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆలేటి పూర్ణచంద్రరావును వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఎకో పార్క్ నందు శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అవ్వారు కృష్ణారావు మాట్లాడుతూ, ఆలేటి పూర్ణచంద్రరావు గుంటూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడం తమకెంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఆయన పద్మశాలి సామాజిక వర్గ సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుంరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ, గుంటూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి ఆలేటి పూర్ణచంద్రరావుకు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. పద్మశాలి సామాజిక వర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి హక్కుల సాధనకు కృషి చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. వాకర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ సర్దార్ జంజను వెంకట సాంబశివరావు (ఒఖిఖ) మాట్లాడుతూ, ఆలేటి పూర్ణచంద్రరావు సమర్థతను గుర్తించి గుంటూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి పదవిని కేటాయించినట్లు తెలిపారు. ఈ నెల 26 వ తేదీన మంగళగిరి తెనాలి ఫ్లైఓవర్ వెంబడి గల అంది చంటి ప్రాంగణం నందు జరుగు పద్మశాలి మహాసభను జయప్రదం చేసేందుకు పద్మశాలీలందరినీ ఏకతాటిపైకి తీసుకురావాలని కోరారు. ఈ మహాసభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హాజరవుతున్నారని తెలిపారు. సహాయ కార్యదర్శి బాణాల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఆలేటి భానుచంద్రరావు భవిష్యత్తులో మరిన్ని పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. పద్మశాలి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుద్దంటి రవి కిరణ్ జి మాట్లాడుతూ, ఆలేటి పూర్ణ చంద్ర రావు పద్మశాలిని హక్కుల సాధన కోసం పాటు పడాల్సిన అవసరం ఉందని, పద్మశాలీలను ఐక్యపరిచి, ఈ నెల (ఏప్రిల్) 26 న జరగబోవు మహాసభను సక్సెస్ చేయాలని పిలుపు నిచ్చారు. వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సిహెచ్ దుర్గారావు, నేచర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాండ్రు రవి, సభ్యులు ప్రసాద్ మాట్లాడుతూ, గుంటూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన పూర్ణచంద్రరావు కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి నేరెళ్ల లక్ష్మణరావు, కార్యవర్గ సభ్యులు శరత్ చంద్ర ప్రసాద్, ఎస్ ఏ షరీఫ్, రెడ్డి వెంకయ్య, కే ప్రభాకర్, విటల్ రావు, షేక్ సుభాని, సీనియర్ వాకర్స్ సభ్యులు ఎస్కె జిలాని, వీరారెడ్డి, పాండురంగారావు, అంకం శ్రీనివాసరావు, నంబూద్రి పాద్, ఇంటూరి ప్రసాద్, బాబు, ఆర్టీసీ భాస్కరరావు, బిఎస్ఎన్ఎల్ భాస్కరరావు, ఉదయ్, తులసి వనం సాంబశివరావు, నేచర్ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి రామకృష్ణ, ఉన్నతి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి మురహరి రావు, ఆలపాటి రాధిక తదితరులు పాల్గొన్నారు.

# తన్నీరు నాగేశ్వరరావు పై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని చిల్లకల్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




**జగ్గయ్యపేట ఏప్రియల్ 19 మనం న్యూస్:** జగ్గయ్యపేటవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పై తప్పుడు ఆరోపణలు చేసి కన్న పై చిల్లకల్లు పోలీస్ స్టేషన్ లో స్థానిక నాయకులతో కలిసి వైఎస్ఆర్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గొర్రెపాటి బుల్లయ్య ఫిర్యాదు చేశారు. ఇటీవల కాలవ వెంకటేశ్వరావు (కన్న) సోషల్ మీడియా మరియు ఇతర వేదికల ద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పై తప్పుడు ప్రచారం నిర్వహిస్తూ, పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక జనసేన పార్టీని అడ్డుపెట్టుకొని కన్న తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అంటూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చిల్లకల్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన్నీరు నాగేశ్వరరావు పై అసత్య ఆరోపణలు చేస్తూ పార్టీని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఈ సందర్భంగా వైసిపి నేతలు తెలిపారు. అవినీతి ఆరోపణలో ఉన్న కాలువ కన్నా అనే వ్యక్తి పై జగ్గయ్యపేట నియోజకవర్గంలో గతంలో ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయి అన్నారు. అలాంటి వ్యక్తి సోషల్ మీడియాలో తన్నీరు నాగేశ్వరావుపై అనుచిత వ్యాఖ్యలు,వ్యక్తిగత విమర్శలు చేయడం దారుణం అని జగ్గయ్యపేట నియోజక వర్గంలో తన్నీరునాగేశ్వరావు ఆధ్వర్యంలో పార్టీ చాలా బలంగా ఉంది అని పార్టీ శ్రేణులను బలహీనపరచడానికి చేస్తున్న కుట్రలో భాగమే ఈ విమర్శలు అని అన్నారు. కన్నాపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ విధమైన నిరాధార ఆరోపణలు ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి తప్పుడు ప్రచారాలను అరికట్టాలని పోలీస్ అధికారులను అభ్యర్థించారు, ప్రజలు కూడా ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మకుండా, నిజాలను తెలుసుకుని స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామల్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి శీలం మంగారావు, న్యాయవాది ఓర్సు వెంకటరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, కాపు నాయకులు బొచ్చు హరి, నాయకులు దొంగల జానకీ, గొళ్ళ రామకృష్ణ రామయ్య, ఉబ్బల రంగా, షేక్ లాల్ జాన్, తదితరులు.

# జలధార - జలహారతి కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ లోవరాజు

**నందిగామ,ఏప్రిల్ 19,(మనం న్యూస్):** నందిగామలో జలధార జలహారతి కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. భూగర్భ జలాల పెంపుకోసం ఇంకుడు గుంతలు తవ్వించారు. వర్షపు నీటి నిల్వ, నీటి వృథా నివారణపై ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్ పెక్టర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఎస్ఎఎస్ఎ ప్రతిజ్ఞ చేశారు.



# వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



**▸▸ నందిగామ నెహ్రూనగర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

నందిగామ, ఏప్రిల్ 19, (మనం న్యూస్): ఆదివారం నాడు నందిగామ పట్టణం నెహ్రూనగర్లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నందిగామ నియోజకవర్గం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. వేద పండితులు, ప్రధాన అర్చకులు తంగిరాల సౌమ్య కి ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్త జనులకు ఎమ్మెల్యే అభివాదం చేసి, వారి సంకల్పాలు నెరవేరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తులందరికీ మంగళకరమైనది. దైవీక ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, భక్తులు, వేద పండితులు, దేవాలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొని, మహోత్సవాన్ని విశేషంగా అలంకరించారు.

# బాలుడు ప్రీతం గుండె శస్త్ర చికిత్సకు కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**▸▸ దాతలు మరింత సహకారం అందించాలని సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు విజ్ఞాపన**



జగ్గయ్యపేట, ఏప్రిల్ 19 మనం న్యూస్: గుండెకు రంధ్రం ఉన్న మహిళా రిపోర్టర్ మాతంగి పుష్పలత కుమారుడు ప్రీతంకు శస్త్ర చికిత్సకు రూ.5,000 ఆర్థిక సాయాన్ని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ఏపీఎంపీఏ అధ్యక్షులు కాకరపర్తి వెంకట రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పొన్న వంశీల ద్వారా అందజేశారు. చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ సముద్రాల రాజ్యలక్ష్మి పుణ్య తిథిని పురస్కరించుకొని ఈ వితరణ అందజేశారు. ఈ సందర్భంగా కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ, కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ విద్య, వైద్య అవసరాల కోసం తన పరిధిలో ఎల్లప్పుడూ సహాయం అందించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. చిన్నారి ప్రీతం తక్షణ శస్త్ర చికిత్సకు,దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రస్టీలు సముద్రాల సీతారాములు, ట్రస్ట్ ప్రతినిధి సిహెచ్ కోటేశ్వరరావు , సిబ్బంది పాల్గొన్నారు.

# గోరంట్ల వెంకటేశ్వర స్వామి దేవస్థానం సొసైటీ పెద్ద గుడిని దర్శించుకున్న కేంద్ర మంత్రి పెమ్మసాని

గుంటూరు ఏప్రిల్ 19 (మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరు,గోరంట్ల, అమరావతి రోడ్ నందు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన సొసైటీ పెద్ద గుడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ అష్టబంధన మహాసంప్రోక్షణ సహిత మహా కుంభాభిషేకం మరియు 59 అడుగుల జీవధ్వజస్థంబ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు .ఈ కార్యక్రమంలో గుంటూరు ౹ఇఖి చైర్మన్ వడ్రాణం హరిబాబు , కూటమి నాయకులు,ఆలయ అర్చకులు, స్వామి వారి భక్తులు,అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మహిళలు మరియు తదితరులు.



# మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు ఢిల్లీ పయనం మహిళా బిల్లుకా లేక ఫోటోలకా?

**▸▸ వైసిపి స్టేట్ జాయింట్ సెక్రటరీ మద్దుకూరు సాయిబాబు ఆగ్రహం**




నందిగామ,ఏప్రిల్ 19,(మనం న్యూస్): మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు ఢిల్లీ పయనం మహిళా బిల్లుకా లేక ఫోటోలకు ఫోజులు ఇవ్వడానికా అని వైసిపి స్టేట్ జాయింట్ సెక్రటరీ మద్దుకూరు సాయిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారము జరిగిన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా జరిగిన పరిణామాలు రాష్ట్ర ప్రజలందరినీ ఆశ్చర్యానికి గురిచేశాయి. తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు అందరూ కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఫోటోలు దిగడం జరిగింది. ఈ ఫోటోలు నిన్న, ఈరోజు సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. ఒకవైపు ఎన్డీఏ పక్షాన్ని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ని, భారతీయ జనతా పార్టీని విమర్శిస్తూ, అవమానిస్తూ మాట్లాడిన వ్యక్తులతో సన్నిహితంగా వ్యవహరించడం, వారితో కలిసి ఫోటోలు దిగడం తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వంద్వ వైఖరిని స్పష్టంగా చూపిస్తోంది. అదే సమయంలో, నిన్న చంద్రబాబు నాయుడు సమక్షంలో బ్లాక్ డే అంటూ నినాదాలు చేయడం రాష్ట్ర ప్రజలకు హాస్యాస్పదంగా కనిపిస్తోంది. ముఖ్యంగా మహిళా సాధికారత గురించి మాట్లాడే తెలుగుదేశం పార్టీ మహిళా ఎమ్మెల్యేలు, నాయకులు, ఎంపీలు మహిళల పక్షాన నిలబడాల్సిన బాధ్యత ఉన్నవారు. మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో, రేవంత్ రెడ్డి తో ఫోటోలు దిగడం ద్వారా రాష్ట్ర మహిళలకు ఏమి సందేశం ఇస్తున్నారు? మీరు నిజంగా మహిళల పక్షాన ఉన్నారా, లేక రాజకీయ ప్రయోజనాల కోసం మాటలు మాత్రమే మాట్లాడుతున్నారా అన్న సందేహం ప్రతి మహిళ మనసులో తలెత్తుతోంది. కాంగ్రెస్ పార్టీని బూటకపు పార్టీ అని విమర్శించే తెలుగుదేశం పార్టీ నాయకులు, అదే కాంగ్రెస్ ముఖ్యమంత్రితో కలిసి స్నేహపూర్వకంగా ఫోటోలు దిగడం ఏ విధమైన రాజకీయ నైతికతకు చెందుతుంది? మీ మంత్రులు, మీ ఎమ్మెల్యేలు ఇలా వ్యవహరిస్తే, వారి మీద మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటారు? ప్రజలకు మీరు స్పష్టత ఇవ్వాలి. ఈ సందర్భంగా మా విజ్ఞప్తి ఏమిటంటే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెంటనే ఈ ఘటనపై స్పందించి, పార్టీ నాయకులపై తగిన చర్యలు తీసుకోవాలి. మహిళల పక్షపాతిగా మీరు నిజంగా ఉన్నారని నిరూపించుకోవాలంటే, ఇలాంటి ద్వంద్వ రాజకీయాలను ఖండించి, స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. పార్లమెంట్ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన ఈ చర్యలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఈ విధమైన రాజకీయాలను ఇకపై సహించబోమని స్పష్టం చేస్తున్నాము.

## వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థిని
# అనూషను సత్కరించిన ఎమ్మెల్యే

**▸▸ పదివేల రూపాయల నగదు బహుమతిని అందించిన ఎమ్మెల్యే రాజగోపాల్**

జగ్గయ్యపేట ఏప్రియల్ 19 మనం న్యూస్: జగ్గయ్యపేట పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన జూనియర్ ఇంటర్ విద్యార్థిని ఎన్. అనూష సీఈసీ గ్రూపులో 494/500 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ పొందిన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అనూషకు రూ.10,000 నగదు బహుమతి అందజేసి అభినందనలు తెలిపారు. జగ్గయ్యపేట విద్యారంగ చరిత్రలో మొట్టమొదటిసారిగా స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన వాగ్దేవి జూనియర్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులను ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుస్సా సురేష్, కరస్పాండెంట్ సరిత, బొగ్గవరపు రాజా, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, కృష్ణ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్ యానాల గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



● జనాబ్ షేక్ ఖాజా మోహిద్దీన్ చిష్టి

(గుంటూరు, ఏప్రిల్,19,మనం న్యూస్): ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి పవిత్ర హజ్ యాత్రకు బయలుదేరిన యాత్రికులకు వీడ్కోలు పలకడం చాలా సంతోషంగా ఉంది. ఈ శుభ సందర్భంలో హజ్ యాత్రికులకు అవసరమైన అన్ని సౌకర్యాలను, వసతులను కల్పించినందుకు మరియు ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

**ముఖ్యంగా సహకరించిన వారికి ధన్యవాదాలు:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ కి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి: హజ్ యాత్రికుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, గన్నవరం విమానాశ్రయం వద్ద అత్యుత్తమ వసతి కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు. జనాబ్ ఌఅ. షరీఫ్ (మైనారిటీ సంక్షేమ సలహాదారులు), జనాబ్ఌ్రా.క్ర. ఫరూక్ (మైనారిటీ సంక్షేమ శాఖ మాత్యులు): మీ సమక్షం మరియు దిశానిర్దేశం యాత్రికులకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చింది.

జనాబ్ హాజీ షేక్ హసన్ బాషా (ఏపీ హజ్ కమిటీ ఛైర్మన్) మరియు జనాబ్ షేక్ షిబ్లి (ఏపీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్): కార్యక్రమ నిర్వహణలో మీరు పోషించిన పాత్ర అభినందనీయం. గుంటూరు జిల్లాకు చెందిన మరియు ఎమ్మెల్యేలకు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర మైనారిటీ నాయకులకు నా ధన్యవాదాలు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లిం సోదర సోదరీమణులందరూ క్షేమంగా వెళ్లి రావాలని, మన రాష్ట్రం మరియు దేశం సుభిక్షంగా ఉండాలని ఆ అల్లాహ్ను ప్రార్థిస్తున్నానని జనాబ్ షేక్ ఖాజా మోహిద్దీన్ చిష్టి మాజీ కార్పొరేటర్, 12వ డివిజన్, గుంటూరు తెలిపారు

# మణిపాల్ హాస్పిటల్‌లో అగ్నిమాపక వారోత్సవాలు



(మంగళగిరి, ఏప్రిల్,19,మనం న్యూస్): మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మణిపాల్ ఆసుపత్రిలో ఈ రోజు అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఈరోజు హాస్పిటల్ లో సాధారణం గా సంభవించే అగ్నిప్రమాదాలు లేదా ఇతర ప్రమాదాలు గురించి తీసుకోవాల్సిన చర్యలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హాస్పిటల్ లో ఏదైనా ప్రమాదం గుర్తించిన వెంటనే వారు మిగిలిన సిబ్బందిని అప్రమత్తం చేసి వెనువెంటనే అగ్నిప్రమాదాన్ని నియంత్రించే విధం గా చర్యలు తీసుకోవాలని లేదంటే ఆలస్యం జరిగే కొద్ది ఎక్కువ ఆస్తి నష్టం మరియు ప్రాణ నష్టానికి దారి తీస్తుంది అని తెలియచేశారు. హాస్పిటల్లో మంచి హౌస్ కీపింగ్ సిబ్బంది మరియు సెక్యూరిటీ సిబ్బంది ఫైర్ సంబంధిత ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అదే విధంగా ప్రమాదం సంభవించినపుడు కేవలం మెట్ల మార్గంలో మాత్రమే ఉపయోగించాలని రోగులను బయటకు తీసుకురావటం లో అందరూ సహకరిస్తూ సురక్షిత ప్రాంతానికి చేర్చాలి అని అగ్నిమాపక సిబ్బంది తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వర్లు అగ్నిమాపక సిబ్బంది,హాస్పిటల్ యాజమాన్యం, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కళకు కీర్తి.. కొండపల్లి బొమ్మకు కొత్త ఊపిరి



పి.మీరాహుస్సేన్ ఖాన్

(విజయవాడ, మనం బ్యూరో): 400 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన కొండపల్లి బొమ్మ కళకు కీర్తి.. కళాకారులకు కొత్త ఊపిరినిచ్చేలా కొండపల్లి బొమ్మల పండగను నిర్వహిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.కొండపల్లి బొమ్మల ప్రాచీన కళకు మరింత ప్రాచుర్యం కల్పించాలనే లక్ష్యంతో కొండపల్లిలో జరుగుతున్న కొండపల్లి బొమ్మల పండగ రెండో రోజు ఆదివారం సాయంత్రం నిర్వహించిన మెగా హెరిటేజ్ కార్నివాల్ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది కళాకారులు, కొండపల్లి బొమ్మల హస్తకళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకున్నారు. డప్పు, పులి వేషాలు, తప్పెటగుళ్ళు, థింసా, గరగలు, కీలు గుర్రాలు.. ఇలా 12 రకాల సంప్రదాయ కళల కళాకారుల ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి కమిషన్ ఛైర్పర్సన్ తేజస్వి పొడపాటి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరైన ఈ కార్యక్రమం ఆద్యంతం కళా సాంస్కృతిక సంబరమై వావ్ అనిపించింది.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కొండపల్లి అందమైన ప్రాంతం.. కొండపల్లి బొమ్మ మరింత అందమైన సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని.. ఈ కళను భావితరాలకు వారసత్వ సంపదగా అందించాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలు



నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాజధానికి ముఖద్వారంగా ఉన్న ప్రాంతంలోని కొండపల్లి ఖిల్లాను కూడా పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని.. ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో త్వరలో ప్రత్యేక కార్యాచరణతో పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

## కొండపల్లి బొమ్మ మన ఆత్మ గౌరవానికి ప్రతీక: ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు

కొండపల్లి బొమ్మ అలనాటి రాజుల సాంస్కృతిక కళా పోషణకు ప్రతీక అని.. రాచరికం పోయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆ బొమ్మ వైభవం వర్ధిల్లుతోందని, ఈ వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే లక్ష్యంతో ఈ పండగను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు తెలిపారు. త్వరలోనే ఖిల్లాపై లేజర్ షో ప్రారంభయ్యేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు. కొండపల్లి బొమ్మను, కొండపల్లి ఖిల్లాను రెండింటినీ కాపాడుకోవాలనే గొప్ప సంకల్పంతో కళాకారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు తెలిపారు.

## గ్లోబల్ హెరిటేజ్ బ్రాండ్గా కొండపల్లి బొమ్మ: రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి కమిషన్ ఛైర్పర్సన్ తేజస్వి పొడపాటి

కొండపల్లి బొమ్మను లోకల్ బ్రాండ్ నుంచి గ్లోబల్ హెరిటేజ్ బ్రాండ్ స్థాయికి తీసుకెళ్లేందుకు గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా చేస్తున్న కృషిలో భాగంగా ఈ పండగను నిర్వహించడం జరుగుతోందని.. ఈ బృహత్తర కార్యక్రమానికి సాంస్కృతిక శాఖ కూడా అన్ని విధాలా సహాయ సహకారాలు అందించనున్నట్లు రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి కమిషన్ ఛైర్పర్సన్ తేజస్వి పొడపాటి అన్నారు. ఎక్కడా లేని విధంగా కొండపల్లి బొమ్మల ఎక్స్పీరియన్స్ సెంటర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపీ, గౌరవ శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ సారథ్యంలో ఈ ప్రాంతంతో పాటు కొండపల్లి బొమ్మ ఖ్యాతి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తేజస్వి పేర్కొన్నారు. కార్నివాల్లో కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, స్థానిక నాయకులు సీతారామయ్య, రామ్మోహనరావు (గాంధీ), రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు, కొండపల్లి ఆరట్స్ అండ్ క్రాఫట్స్ సొసైటీ ఛైర్మన్ సూర్యప్రకాశ్, సొసైటీ ప్రతినిధులు, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, జిల్లా యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.



# అజ్మీర్ దర్గాలో సయ్యద్ సలీమ్ (సలీమ్ హలీమ్ )చాదర్ సమర్పణ

● సిఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు

(రాజస్థాన్ .అజ్మీర్ దర్గా,మనం న్యూస్) : నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శుభసందర్భంగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాధ్ (చిన్ని )సూచనలతో అజ్మీర్ దర్గాలో ప్రతేక ప్రార్ధనలు నిర్వహించిన్నారు రాష్ట్రం సుభిక్షంగా వుండాలని ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కుటుంబం పై అల్లాహ్ కృపా కటాక్షాలు ఎల్లవేళలా వుండాలని రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని సంకల్పంతో ..అమరావతి త్వర తరతిగా దినదిన అభివృద్ధి ప్రపంచపటంలో ఖ్యాతి చెందాలని ,సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా ప్రతేక ప్రార్ధనలతోపాటు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించిన మైనార్టీ నేతలు సయ్యద్ సలీమ్ (సలీమ్ హలీమ్ ) బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా అయన నిండు నూరేళ్లు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధలాలని కోరుకుంటూ వన్ టౌన్ పాతబస్తీ టీడీపీ నేత లు షాజహూర్ ముసాఫిర్ ఖానా అధ్యక్షులు సయ్యద్ సలీమ్ (సలీమ్ హలీమ్ ).టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ తాజుద్దీన్ ,సయ్యద్ అనాజ్ 54 డివిజన్ మాజీ సెక్రెటరీ మరియు నసీరుద్దీన్ దర్గా ధర్మకర్త .....రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్ షరీఫ్లో 13 శతాబ్దపు సూఫీ గురువులు ,మరియు దక్షిణ ఆసియాలోని చిష్తీ సంప్రదాయ స్థాపకులు హజరత్ సయ్యద్ ఖాజా మొయినుద్దీన్ మహాత్ములవారికి చాదర్ సమర్పించి న్నారు సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ మానవత్వం, అభ్యుదయం, ఆధునిక విజ్ఞానం కలగలిసిన అరుదైన నాయకుడు... భేదభావం లేకుండా అందరికీ వెలుగులు పంచే పున్నమి చంద్రుడు నారా చంద్రబాబునాయుడు ప్రపంచ ప్రజలకోసం నిండు నూరేళ్లు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధలాలని ,మంత్రి నారా లోకేష్ ,నారా బ్రహ్మణి ,నారా దేవాన్ష్ ,నారా భువనేశ్వరి నిండునూరేళ్ళు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిలుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నా వారి యావత్తు కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిలాల్లని అజ్మీర్ దర్గాలో ప్రముఖ మతగురువులతో ప్రతేక ప్రార్ధనలు నిర్వహించామని అన్నారు .షేక్ తాజుద్దీన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే సీఎం నారాచంద్రబాబు నాయుడు సారథ్యంలో అవినీతిరహితమైన పాలనా నడుస్తున్నా రాష్ట్రం ఏపీ ...చందా ..దందా లేకుండా అభివృద్ధి పథంలో ముందంజలో ఏపీలోనే అగ్రగామిగా పశ్చిమానియోజకవర్గాని మొదటిస్థానం లోనిలబెట్టిన గొప్ప మానవతా వాది మాజీ కేంద్రమంత్రి ,శాసన సభ్యులు వై సుజానా చౌదరి కుటుంబసభ్యులు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిలాలని ,కేశినేని శివనాధ్ (చిన్ని )కుటుంబం నిండు నూరేళ్లు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని టీడీపీ మైనార్టీ నేతలు సయ్యద్ సలీమ్ (సలీమ్ హలీమ్ ) బృందం అజ్మీర్ దర్గాలో ప్రతేక ప్రార్ధనలు చేసారు అని అన్నారు ఈకార్యక్రమములో పశ్చిమానియోజకవర్గంలో పలువురు మైనార్టీలు పాల్గొన్నారు అని పేర్కొన్నారు





